లైంగిక వేధింపులకు పాల్పడ్డ వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: మండలంలో లైంగిక వేధింపులకు పాల్పడ్డ వ్యక్తిని అరెస్టు చేశామని స్థానిక ఎస్ఐ పరశురాముడు తెలిపారు. ఎస్ఐ మంగళవారం మాట్లాడుతూ మండల కేంద్రంలోని బైరెడ్డిపల్లి ఎన్టీఆర్ నగర్‌కు చెందిన ఓ మహిళ ఇంట్లో ఒంటరిగా ఉండగా అదే కాలనీకి చెందిన ఎస్ నాగరాజా ఇంట్లోకి వెళ్లి ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ మేరకు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ పరశురాముడు స్పందించి నిందితుడు నాగరాజాపై 16/ 2025 క్రైం నెంబరుతో కేసు నమోదు చేసి అరెస్టు చేశామనిపేర్కొన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

సైబర్ మోసాలకు.. అప్రమత్తతే రక్ష

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్ : సైబర్ నేరాలు సమాజంలో వేగంగా విస్తరిస్తూ విపత్తుగా మారాయి. సాంకేతికత అభి వృద్ధితో పాటు, సైబర్ నేరగాళ్ల కూడా తమ నైపుణ్యాలను పెంచు కుంటున్నారు. డేటా దొంగిలించడం, మోసపూరిత ఫోన్ కాల్స్, ఇమెయిల్ మోసాలు, సోషల్ మీడియాలో మోసాలు, బ్యాంకింగ్ డేటా దొంగిలించడం, ఆన్‌లైన్ షాపింగ్ మోసాలు, ఫేక్ సైట్లు, సోషల్ మీడియాలో భయపెట్టే సందేశాలు పంపడం వంటి నేరాలు చాలా మందిని వలలో వేసుకుంటున్నాయి. ముఖ్యంగా, అసమర్థులైన పాస్‌వర్డ్‌లు, అవగాహన లేకుండా క్లిక్ చేసే లింక్స్, మీ వ్యక్తిగత వివరాలను పంచు కోవడం వంటి చర్యలు సైబర్ నేరగాళ్లకు సహకరిస్తాయి. అందువల్ల ప్రజలు తమ డేటాను సురక్షితంగా ఉంచుకోవడం, మోసపూరిత మెసేజ్‌లు, ఫోన్ కాల్స్‌కి సమాధానం ఇవ్వకుండా ఉండడం, ఆన్‌లైన్ లావాదేవీల్లో జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం. ఇతర క్రైమ్ లతో పోలిస్తే సైబర్ క్రైమ్ నేరాలు ప్రతి ఏటా 12 శాతం పెరుగు తున్నాయి. తక్కువ డబ్బుకు ఎక్కువ మొత్తం వస్తుందనే ఆశ చూపి డబ్బులు కడితే ఉద్యోగం ఇప్పిస్తామని మోసం చేసి పలు దఫాలుగా ఎక్కువ నగదు తీసుకోవడం, పార్ట్ టైం ఉద్యోగాలు ఇప్పిస్తామని వాట్సప్ గ్రూప్ లలో మెసేజ్ లు పంపించడం, ఇలా చాలా రకాలుగా సైబర్ మోసాలకు లోనవు తున్నారు.. అలానే బ్యాంకు లావాదేవీలపై నేరాలు, స్కాన్ ఉపయోగించి లావాదేవీలు ద్వారా కూడా మోసాలు జరుగుతున్నాయి. టెలిగ్రామ్ మెసేజింగ్, వాట్సాప్ మెసేజింగ్, వెబ్‌సైట్‌లు, మొబైల్ యాప్‌లు, చెల్లింపు గేట్‌వేలు, కంపెనీలు, బ్యాంక్ ఖాతాలు, క్రిప్టోకరెన్సీ మొదలైనవి ఉపయోగిస్తున్నారు. ప్రలోభ పెట్టే లింక్ లను ట్విట్టర్ ఎకౌంటులకు పంపడం, ఆ లింక్ ద్వారా వాట్సాప్ బిజినెస్ ఎకౌంటులో జాయిన్ అయి తద్వారా బెట్టింగ్‌కు సంబంధించి యాప్‌లలో జాయిన్ అయ్యి, మోసపూరితమైన మాటలతో డిజిటల్ రూపంలో డబ్బు ఆ వ్యక్తి ఖాతాలో జమ అవుతున్నట్లు నమ్మకం కల్గిస్తూ ఆ యాప్ లో గెలిచిన డబ్బులు ఉన్నట్టు చూపించి దాన్ని విత్ డ్రా చేసుకోవాలంటే కొంత డబ్బులు జమ చెయ్యాలని చెప్పి, అలా డబ్బులు వేసిన తర్వాత అది నిర్ణీత సమయంలోపు వెయ్యలేదని, దానికి ఫైన్ కట్టాలని మళ్లీ డబ్బులు వేయమని చెప్పి ఆశపెట్టి పలు సార్లు డబ్బులు వేయించుకొని ఇలా బాధితుడిని పలు మార్గాలలో ప్రలోభ పెట్టి లక్షల రూపాయల డబ్బును వివిధ రకాల పేమెంట్ విధానాలలో సైబర్ నేరగాడు తన ఖాతాలకు బదలాయించుకొని మోసానికి పాల్పడుతున్నారు.

జిల్లాలో సైబర్ నేరాగాళ్ల ఉచ్చులో

చిత్తూరు జిల్లాలో కొంత మంది బాధితులు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కి ఇంటిలోనే ఉంటూ లక్షలు సంపాదించవచ్చునని నగదు పోగొట్టుకున్నారు. యువత బెట్టింగ్ కి బానిస అయ్యి, డబ్బులు పోగొట్టుకొని చివరికి ఆత్మహత్య వరకు వెళ్తున్నారు. విద్యార్థులు, ఉన్నత చదువులు చదివి కూడా ఇలాంటి బెట్టింగ్‌లకు పాల్పడి పోలీస్ రికార్డులలో నమోదు కావడం వల్ల వారి భవిష్యత్తు ప్రశ్నార్థకం కావడంతో పాటు, పదే పదే ఇలాంటి నేరాలకు పాల్పడితే వారి పైన షీట్ ఓపెన్ చేస్తున్నారు. ఇటువంటి సామాజిక రుగ్మతలకు యువత దూరంగా వుండాలని, తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన, వారి అలవాట్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

వ్యక్తిగత వివరాలు వెల్లడించొద్దు..

ఒకే ఒక్క క్లిక్ మీ డేటాను అపహరిస్తుంది. ఇ-మెయిల్, ఎస్ఎంఎస్, సోషల్ మీడియాలో వచ్చిన అనుమానాస్పద లింక్స్‌ను క్లిక్ చేయకండి. మీపర్సనల్ డేటాను దొంగిలిస్తారు. మీ పాస్‌వర్డ్‌లు భద్రంగా ఉంచుకోండి. వాటిని ఎవరితోనూ పంచుకోవద్దు. ఎప్పటి కప్పుడు మీ పాస్‌వర్డ్‌లను మారుస్తూ ఉండాలి.. యువత పార్ట్ టైమ్ జాబ్ ఆఫర్లు, ఇంటర్నెట్, మెసేజింగ్ ప్లాట్ ఫామ్‌లు మొదలైన ఇతర ప్రకటనలకు ఆకర్షితులవుతుంటారు. వారి ఆశను అవకాశంగా తీసుకొని తక్కువ సమయంలో డబ్బు రెట్టింపు అవుతుందని అధిక జీతం లేదా కమీషన్లు లేదా అధిక రాబడి వస్తుందని వాగ్దానం చేస్తారు. ప్రకటనలు, ఎస్ ఎం ఎస్ ల ద్వారా సాధారణంగా ఒక లింక్ ఉంటుంది. ఇది నేరుగా టెలిగ్రామ్, వాట్సాప్ చాట్ లో చేరమని వారిని అడుగుతారు. పార్ట్ టైమ్ ఉద్యోగాల పేరిట విదేశీ నెంబర్ల నుండి వచ్చే మోసపూరిత వాట్సప్ సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

అత్యాశతో డబ్బు పోగొట్టుకోవద్దు

స్మార్ట్ ఫోన్‌లో ప్లే స్టోర్‌లో ఫేక్ లోన్ అప్లన్ ఇన్‌స్టాల్ చేసుకోవద్దు. లోన్ యాప్ లకు మీ ఫోన్ లోని కెమెరా, కాంటాక్ట్, మీడియా, గ్యాలరీ, లోకేషన్ పర్మిషన్, ఆధార్, ఓటిపిలను ఇవ్వకండి. ఈ పర్మిషన్ లు అడుగు తున్నారంటే ఆ యాప్ ప్రమాదకరమని గుర్తించాలి. మీ ఫోన్ లోని వ్యక్తిగత సమాచారాన్ని, ఫోన్ నెంబర్లను ఫొటోలను ముందు దొంగలిస్తారు. వ్యక్తిగత సమాచారం ఆధారంగా మీ ఫొటోలను అశ్లీలంగా మార్ఫింగ్ చేసి మీ బంధువులకు, స్నేహితులకు పంపిస్తామని బ్లాక్ మెయిల్ చేస్తూ ఎక్కువ డబ్బు కోసం వేధిస్తారు. మీరు తీసుకున్న లోన్ చిన్నదే. కానీ ఎంత డబ్బు చెల్లించినా ఇంకా బాకీ ఉన్నారంటూ బ్లాక్ మెయిల్ చేస్తారు. మోసాలకు గురైతే వెంటనే మౌనం వీడి జిల్లా పోలీస్ వాట్సప్ నెంబర్ 9440900005 కు గాని, సైబర్ మిత్ర 9121211100, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 , సైబర్ క్రైమ్ పోర్టల్ , వెబ్ లేదా జిల్లా పోలీసు కార్యాలయం, చిత్తూరులో పని చేస్తున్న సైబర్ సెల్‌కు గాని నేరుగా వచ్చి ఫిర్యాదు చేయండి..

యువత అప్రమత్తంగా ఉండాలి

సైబర్ ఫిర్యాదుల కోసం 1930 కి కాల్ చేయండి

చిత్తూరు అర్బన్ : సైబర్ మోసాల పై యువత అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. ప్రపంచ సురక్షమైన ఇంటర్నెట్ దినోత్సవం సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ సమావేశం హాలులో డిఎఐఓ వెంకటేశ్వర్లుతో కలసి సైబర్ మోసాలకు సబంధించిన పోస్టర్‌ను కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సైబర్ మోసాలపై యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి సంవత్సరం 11 ఫిబ్రవరి రెండవ మంగళవారం ప్రపంచ వ్యాప్తంగా సురక్షమైన ఇంటర్నెట్ దినోత్సవం జరుపుకుం టున్నారని అందులో భాగంగా చిత్తూరు జిల్లా లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. డిజిటల్ అరెస్ట్, కెవైసి ఓటిపి నెట్ బ్యాంకింగ్ ఫ్రాడ్ , ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్ స్కామ్, లాటరీ స్కామ్స్, క్రెడిట్ అండ్ డెబిట్ స్కామ్స్, ఫిషింగ్, ఫేక్ యాప్స్, లోన్ స్కామ్స్, వర్క్ ఫ్రం హోం స్కామ్స్, జాబ్ స్కామ్స్, యుపిఐ స్కామ్స్, లోన్ స్కామ్ వీటికి సంబంధించి ఎక్కువ సైబర్ మోసాలు జరుగుతుంటాయని తెలిపారు.

ఇంటర్నెట్ వినియోగం పై అవగాహన అవసరం: కలెక్టర్

చిత్తూరు అర్బన్ : పిల్లలు, యువత, పెద్దలు అంతర్జాలం వినియోగంపై అవగాహన పెంచుకుని దీని నుండి జరిగే అనర్థాల నుండి మనల్ని మనం కాపాడు కోవలసిన అవసరం వుందని ఈ దిశగా ఉపాధ్యాయులు, ఎంఈఓ లు అవగాహన పెంచాలని కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా

వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సుమిత్ కుమార్

కలెక్టర్, ఎస్పి మణికంఠ చందోలు తో కలసి సైబర్ క్రైమ్, మహిళలు, ఆడ పిల్లల భద్రతకు సంబంధిత అంశాల పై డిఎస్పి లు, సైబర్ క్రైమ్, డిఈఓ, ఆర్ఐఓ ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్, ఎంఈఓలు అన్ని ప్రైవేట్ పాఠశాలల ప్రిన్సిపల్‌లు, హైస్కూల్ హెచ్ఎం లతో అవగాహన నిర్వహించారు. సైబర్ నేరాలపై పిల్లలకు, విద్యార్థులకు, ఉపాధ్యా యు లకు అవగాహన కల్పించే విషయంలో ఎంఈఓ లు చొరవ చూపాలన్నారు. ప్రైవేట్ పాఠశాలల ప్రిన్సిపల్ లు వారి పరిధిలోని విద్యార్థులకు ఈ అంశంపై అవగాహన పెంచాలన్నారు. ఎస్పి మాట్లాడుతూ సైబర్ మోసాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి కాపాడుకునేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు డిఎస్పి లు, సైబర్ క్రైమ్, డిఈఓ, ఆర్ఐఓ ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్, ఎంఈఓలు, ప్రిన్సిపాళ్లు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

వైన్ షాపులు తొలగించాలి

కలెక్టర్, ఎక్సైజ్ సూపరింటెండెంటుకు సిపిఎం జిల్లా కన్వీనర్ వాడ గంగరాజు లేఖ

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్: నగరి నడిబొడ్డులో బస్టాండ్ కూడలి, అంబేద్కర్ విగ్రహం, పిసిఎన్ హైస్కూల్‌కు అతి సమీపంలో వున్న చంద్ర వైన్, పావని వైన్ షాప్ లను మార్పు చేయాలని సిపిఎం జిల్లా కన్వీనర్ వాడ గంగరాజు కలెక్టర్‌కు, ఎక్సైజు సూపరెంటెండెంటుకు మంగళవారం బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖలో ఆయన మాట్లాడుతూ నిత్యం మహిళలు, పిల్లలు వేలాది మంది సంచరించే ప్రదేశంలో వైన్ షాపు నిర్వహిస్తు న్నారని, ఈ షాపు ప్రారంభించే సమయంలో స్థానికులు ప్రజలందరూ కలిసి అభ్యంతరం వ్యక్తం చేశారని తెలిపారు. కొద్ది సమయం ఇస్తే ఖాళీ చేయిస్తామని పోలీసులు హామీ ఇచ్చారని తెలిపారు. అయితే ఐదు నెలలు అవుతున్నా ఖాళీ చేయకపోవడంతో షాపు యాజమాన్యం కోర్టుకు వెళ్లిందని కుంటి సాకు చెప్తున్నారన్నారు. ఈ వైన్ షాప్‌ల వల్ల మహిళలు, పిల్లలు చాలా ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నారని, నిత్యం గొడవలు మహిళలపై అసభ్యకరంగా మాట్లాడడం ఇలాంటి సంఘటనలు రోజు జరుగుతున్నాయని పేర్కొన్నారు. వెంటనే జోక్యం చేసుకుని గతంలో చెప్పిన విధంగా నిబంధనలకు విరుద్ధంగా స్కూలు, బస్టాండు, అంబేద్కర్ విగ్రహం అతి సమీపంలో వైన్ షాపులు ఉండకూడదని నిబంధన ఉన్నప్పటికీ దాన్ని కొనసాగించడం సరి కాదన్నారు. ప్రజలను దృష్టిలో వుంచుకుని వెంటనే వైన్ షాపులను మార్పు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో స్థానిక ప్రజలు ఐక్యంగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

శిశు మరణాలపై సమీక్షిస్తున్న జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు

శిశు మరణాలపై టాస్క్‌ఫోర్స్ కమిటీ సమీక్ష

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధారాణి ఆదేశాలతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఎం సి హెచ్ నోడల్ అధికారి డాక్టర్ జానకిరావు ఆధ్వర్యంలో జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ శిశు మరణాల పై మంగళవారం సమీక్షించారు. జనవరి నెలలో జరిగిన ఐదు శిశు మరణాలపై సంబంధిత వైద్యాధికారులు, బంధు వర్గం,సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు అంగన్వాడీ, ఆశ కార్యకర్తలతో శిశు మరణాల కారణాలపై ప్రత్యక్షంగా సమీక్షించారు. డాక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ శిశువుల మరణాల కారణాలు తిరిగి పునరావృతం కాకుండా పక్కా యాక్షన్ ప్లాన్ తో సేవలు అందించాలన్నారు. గర్భస్థ సమయం నుంచి 4 డాక్టర్ చెకప్ లు, రక్తహీనత రాకుండా, పౌష్టికాహార ప్రాముఖ్యతపై, జె ఎస్ వై, జె ఎస్ ఎస్ కే, సీఎం ఎస్ఎంఎ, పి ఎం వి వి వై అన్ని ఉచిత సేవలను ఉపయోగించు కోవడం, హాస్పిటల్ డెలివరీస్ పై, హానికర లక్షణాలు కనిపించిన వెంటనే 108 ద్వారా రిఫరల్ పై, కచ్చితత్వంతో జాగ్రత్తలు పాటించాలని సూచిం చారు. శిశువులలో తల్లిపాలు ప్రాముఖ్యత, ప్రాణాం త కమైన వ్యాధి నిరోధక టీకాలను ముందుగానే వేయించి శిశు మరణాలు తగ్గించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా నిర్వహించా లని తెలిపారు. . ఈ కార్యక్రమంలో డాక్టర్ జానకిరావు, డాక్టరు ఉషశ్రీ, డాక్టర్ లత, డాక్టర్ ప్రసాద్ రెడ్డి, డాక్టర్ షాహుల్, డాక్టర్ శ్యామల ,డాక్టర్ సుకన్య, వివిధ డాక్టర్లు, ఐసిడిఎస్ పిడి హేమావతి, 108 మోహన్ బాబు, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

బత్తిరెడ్డి కుంట ఆక్రమణ తొలగింపు

స్పందించిన తహాశీల్దారు

ప్రజాశక్తి -వెదురుకుప్పం: మండలంలోని బాలుపల్లి గ్రామంలో ఉన్న 'బత్తి రెడ్డి కుంట ఆక్రమణ' అనే శీర్షికన ప్రజాశక్తి వార్తకు స్పందన వచ్చింది. గత ఆదివారం ప్రజాశక్తిలో వార్త వెలువడింది. స్పందించిన తహాశీల్దార్ రమేష్ బాబు తమ సిబ్బందిని మంగళవారం ఆ కుంట దగ్గరకు పంపించి సర్వే చేయించి ఆక్రమణలు తొలగించారు. స్థానిక పోలీసుల సాయంతో చుట్టూ కంచె ఏర్పాటు చేశారు. స్థానిక వీఆర్వో నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ చెరువులోకి ఎవరూ ప్రవేశం చ వద్దని గ్రామస్తులకు సూచించారు.

బత్తిరెడ్డి కుంట ఆక్రమణలు తొలగిస్తున్న రెవెన్యూ అధికారులు

ఈఎంయూ ట్రెయిన్‌ను పొడిగించండి

స్టేషన్ కన్సల్టేటివ్ సభ్యుల సమావేశంలో అభ్యర్థన

ప్రజాశక్తి -విజయపురం, నగరి : ఈఎంయూ ట్రెయిన్‌ను పుత్తూరు వరకు పొడిగించాలని స్టేషన్ కన్సల్టేటివ్ కమిటీ సభ్యులు కోరారు. మంగళవారం ఏకాంబరకుప్పం రైల్వే స్టేషన్ ఆవరణలో స్టేషన్ కన్సల్టేటివ్ సభ్యుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎస్‌సీసీ సభ్యులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈఎంయూ ట్రెయిన్‌ను పుత్తూరు వరకు పొడిగించాలని, ట్రెయిన్ నెంబర్లు 12164,12163, 22160,22159 లను ఏకాంబరకుప్పం వద్ద ఆపాలని, ఎల్‌సీ 49 వద్ద ఫ్లై ఓవర్ నిర్మించాలని, చెన్నై తిరుపతి మార్గంలో ప్రయాణించే ట్రెయిన్ నెంబరు 66021,66022 లను పునరుద్ధరించాలని కోరారు. ఏకాంబరకుప్పం దళితవాడ రోడ్డులో ఇండియన్ బ్యాంకు సమీపం సబ్‌వే నిర్మించాలని సమావేశంలో సభ్యులు పేర్కొన్నారు. ఈ మేరకు స్టేషన్ అధికారి సదరన్ రైల్వే అధికారులకు లేఖ రూపంలో అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు వినయ్‌కుమార్, అఖిల్‌బాషా, సురేష్, శేఖర్, శ్రీనివాసన్, పొన్నప్పన్, బాలకృష్ణ, రాజమహేశ్వరన్ పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న స్టేషన్ కన్సల్టేటివ్ సభ్యులు

రక్త హీనత లేకుండా పౌష్టికాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : రక్తహీనత లేకుండా గర్భిణులు, బాలింతలు, కౌమార దశ బాలికలు పౌష్టికాహారం తీసుకోవాలని వైద్యాధికారి (స్టేట్) దేవేంద్ర పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధారాణి ఆధ్వర్యంలో 'హెచ్.బీ మీటర్(హిమోగ్లోబిన్) మెయింటినెన్స్' పై ఏఎన్ఎం లకు , ఎం ఎల్ హెచ్ పి లకు స్టేట్ అధికారి దేవేంద్ర ద్వారా మంగళ వారం శిక్షణ అందించారు. గర్భిణులకు, బాలింతలకు ,కౌమారదశ బాలికలకు హెచ్‌బీ ఎలాంటి తప్పులు లేకుండా ఎలా మెయింటైన్ చేయాలో స్టేట్ అధికారి దేవేంద్ర తెలిపారు. తద్వారా రక్తహీనత లేకుంటే గర్భిణులు సులభంగా కాన్పులు, కౌమార దశ బాలికల్లో శారీరక మానసిక ఎదుగుదలతో ఆరోగ్యంగా ఉండొచ్చని తెలిపారు. ప్రతి ఆరోగ్య కార్యకర్త హిమోగ్లోబిన్ క్వాలిటీగా ఎలాంటి తప్పులు లేకుండా మెయింటైన్ చేయాలని తెలిపారు. హెచ్‌బీ మరీ తక్కువ ఉన్న వారికి సుక్రోజ్ ఇంజక్షన్ ఇప్పించాలని తద్వారా త్వరగా ఆరోగ్య వంతులవుతారని తెలిపారు. పేషెంట్లు పట్ల స్నేహ పూర్వక వాతావరణంతో మాట్లాడాలని, అన్ని రకాల యాప్స్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని ,రికార్డ్స్ అన్నీ కూడా అప్డేట్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ట్రైనింగ్ అధికారి దేవేంద్ర, అంగన్వాడి సూపర్వైజర్ హేమావతి, రామ్మోహన్, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.తాగునీటి సమస్య తలెత్తితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

తాగునీటి సమస్య తలెత్తితే చర్యలు: ఎమ్మెల్యే

ప్రజాశక్తి -పలమనేరు: మండలంలో తాగునీటి సమస్య తలెత్తితే అధికారులపై చర్యలు తప్పవని పలమనేరు శాసనసభ్యులు అమరనాథరెడ్డి హెచ్చరించారు. పలమనేరు ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం మండల స్థాయి అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని ఏ నిధులు ఉన్నా మొదటి ప్రాధాన్యత క్రమంలో తాగునీటి కోసం ఖర్చు చేసి నీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు ఇప్పటినుంచే చర్యలు తీసుకోవాలన్నారు. ఇక సీసీ రోడ్లు, అంగన్వాడి భవనాలు, అంగన్వాడి కేంద్రాలలో మరుగుదొడ్ల నిర్మాణం, చెక్ డామ్ లు ఏర్పాటు, పెండింగ్ పనులన్నీ త్వరగా పూర్తయ్యేలా చూడాలన్నారు. ఇక పెండింగ్ బిల్లుల పరిస్థితి, రెవెన్యూ సదస్సులలో గుర్తించిన సమస్యలు, మోడల్ స్కూళ్ల ఏర్పాటుతో మూత పడనున్న పాఠశాలల వివరాలు, లోవోల్టేజి సమస్య ఉన్న గ్రామాలు, సబ్ స్టేషన్ లు అవసరం ఉన్న పంచాయతీల వివరాలను ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇక సాంఘిక సంక్షేమ హాస్టళ్లల్లో జరుగుతున్న పనులపై ఆరా తీశారు. బాలికల హాస్టల్స్ వద్ద సిసి కెమెరాల ఏర్పాటు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. అధికారులకు క్షేత్రస్థాయిలో ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఉన్నతాధి కారులతో చర్చించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం అనుకున్న లక్ష్యాన్ని చేరువ చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు. ఈ సమీక్షలో తహాశీల్దారు ఇన్బనాథన్, ఎంపీడీవో ఖాదర్ బాషా లతో పాటు అన్ని శాఖల అధికారులు, మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

దౌర్జన్యానికి పాల్పడుతున్నాడు..

మాజీ మంత్రి అనుచరుడిపై బాధితుడి ఫిర్యాదు

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్: మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరుడు మధుసూదన్ రెడ్డి తమ భూములను ఆక్రమించేందుకు దౌర్జన్యానికి పాల్పడుతున్నాడని పులిచెర్ల మండలం ఇ రామిరెడ్డిగారిపల్లికి చెందిన సుబ్బిరామి నాయుడు, కృష్ణకుమారి ఆరోపించారు. చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం విలేకరుల సమావేశంలో సుబ్బిరామనాయుడు మాట్లాడుతూ తనకు గ్రామంలో నాలుగు ఎకరాల 75 సెంట్లు భూమి ఉందన్నారు. తన కుమార్తె కృష్ణకుమారికి ఐదు ఎకరాల భూమి ఉందన్నారు. ఈ భూమిలో 40 ఏళ్లుగా మామిడి చెట్లను సాగు చేస్తున్నామని, మధుసూదన్ రెడ్డి అనుచరులు జెసిబిలు తీసుకొచ్చి మామిడి చెట్లు నరికివేసినట్లు పేర్కొన్నారు. సోమవారం అర్ధరాత్రి ఇంటికి నిప్పంటించారని ఆరోపించారు. తమకు ప్రాణహాని వుందని పోలీస్ అధికారులు స్పందించి తమ రక్షణ కల్పించాలని, అధికారులు స్పందించి తమ భూమిని పరిరక్షించాలని కోరారు.

మాట్లాడుతున్న బాధితులు

'అన్వేషణ 2025'లో కుప్పం ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థుల విజయం

విజేతలను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం

ప్రజాశక్తి -కుప్పం టౌన్ : అన్వేషణ 2025 పోటీలలో కుప్పం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచి, జాతీయ స్థాయికి ఎంపికైనట్టు ఆ కళాశాల వ్యవస్థాపక అధ్యక్షులు బిసి నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగస్త్య ఇంటర్నేషనల్, శాంసంగ్ సంయుక్తంగా ఫిబ్రవరి 8వ తేదీ హైదరాబాదులో అన్వేషణ 2025 పోటీలలో నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీలలో కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ 3 వసంవత్సరం చదువుతున్న అరుణ్ కుమార్, అబ్దుల్ తోహీద్ విద్యార్థులు లోగేష్ ఆధ్వర్యంలో తయారు చేసిన బ్లడ్ టెక్ ఇన్నోవేషన్ ప్రాజెక్టుకు నాలుగవ బహుమతి కింద 15 వేల రూపాయలు, ప్రత్యేక ప్రోత్సాహక విభాగంలో పావని, శోభ లు తయారు చేసిన వేస్ట్ వర్త్ ప్రాజెక్టుకు నాలుగవ బహుమతిగా రూ. 5వేలు అందుకుని విజేతలుగా నిలి చారని తెలిపారు. వీరు ఈ నెల 18వ తేదీ బెంగుళూరులో నిర్వహించనున్న జాతీయస్థాయి పోటీలలో పాల్గొన నున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ఛైర్మన్ డాక్టర్ సునీల్ రాజు, కార్యదర్శి సాగర్ రాజ్, ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ బాబు, అధ్యాపక బృందం జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

లక్కీ డిప్‌లో మద్యం షాప్

నాగరాజ గౌడను అభినందిస్తున్న గౌడ సంఘం నాయకులు

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: కల్లు గీత కులాలకు కూటమి ప్రభుత్వం అమలు పరిచిన పది శాతం రిజర్వేషన్ లలో బంగారు పాలెం మండలం నలగాంపల్లి గ్రామానికి చెందిన బుస నాగరాజు గౌడ కు మద్యం షాపు లక్కీ డిప్ ద్వారా లభించింది. చిత్తూరు మున్సి పల్ కార్పొరేషన్ పరిధిలో గీత కార్మికులకు కేటాయించిన మద్యం షాపు చిత్తూరు జిల్లా ఈడిగ బిసి సాధికార సమితి అధ్యక్షులు బుసా నాగరాజ గౌడ్ డ్రా లో గెలుపొందారు. నగరంలో మద్యం షాపు నిర్వహణకు లైసెన్స్‌ను ఎక్సైజు డిప్యూటీ కమిషనర్ విజయశేఖర్ ఇఎస్.శ్రీనివాస్ అందించారని ఆయన తెలిపారు. గౌడ కులస్తులు మద్యం షాప్ రావడంపై ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు జయప్రకాశ్ నాయుడు, చిత్తూరు జిల్లా ఈడిగ గౌడ్ సంఘం అధ్యక్షులు మద్దిలేటి క్రిష్ణమూర్తి గౌడ్, ప్రధాన కార్యదర్శి తుమ్మల గోపి గౌడ్, ఉపాధ్యక్షులు బుసా జనార్ధన్ గౌడ్, నాయకులు మహేంద్ర గౌడ్, నీరజాక్షులు గౌడ్, మురళి గౌడ్, దీనదయాళ్ గౌడ్, భూపతి గౌడ్, వరదయ్య గౌడ్ పాల్గొన్నారు.

గడ్డికి గడ్డు!

- గడ్డి మోపు ధర రూ.100
- ట్రాక్టరు ఎండుగడ్డి కూలి, కిరాయి ఖర్చులతో కలిపి రూ.10 వేలకు పైనే
- పాడిరైతుల ఆవేదన

ప్రజాశక్తి -విజయపురం :

ఎండు గడ్డే కదా.. అనివదిలేసే రోజులు పోతున్నాయి. ఒకప్పుడు వరి పొలాల కోత తర్వాత గడ్డి అలాగే వదిలేసి.. దున్నకాలకు ముందు కాల్చేసేవారు. ఇప్పుడు ఆయా మండలంలో గడ్డి కొరత తీవ్రమవుతోంది. హార్వెస్టర్లతో వరి కోయిస్తుండటంతో సగానికి సగం గడ్డి తరిగి పోతోంది. కూలీ లను పెట్టి వరి కోయించి, పడుగు పెట్టి తొక్కించే రైతులు తగ్గి పోయారు. దీంతో పశువుల పెంపకం దారులు, పాడి రైతులకు గడ్డి సమస్య మొదలైంది. ఎక్కడా ఎండు గడ్డి దొరికే పరిస్థితి కనిపించడంలేదు. ఎక్కడైనా రైతుల దగ్గర ఉంటే అధిక ధరకు కొనాల్సి వస్తోంది. ఈ ఏడాది కురిసిన అధిక వర్షాలు, వరదల కారణంగా వరి పొలాలు నీట మునిగాయి. కోతలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. గడ్డి బాగా దెబ్బతింది. మరోవైపు ప్రభుత్వ ప్రకటనతో ఈ సారి వరిసాగుపై రైతుల్లో సందిగ్ధం నెలకొంది. దీంతో ముందు చూపుతో భారీగా గడ్డిని నిల్వ చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

ట్రాక్టరు గడ్డి ధర పది వేలు పైనే

మండలాల్లో ఏటా మార్చి నుంచి ట్రాక్టర్లలో గడ్డి లోడ్లు ఊర్లకు అమ్మేందుకు వచ్చేవి. ఒక్క కట్ట రూ.25 వరకు అమ్మేవారు. ఈ ఏడాది చాలా చోట్ల ఇంకా పొలాలు కోయకపోవడం, కోసిన ప్రాంతాల్లో గడ్డి పాడవడంతో ఎవరూ అమ్మడం లేదు. దీంతో ఒక్క గడ్డి మోపు ధర రూ.50 నుంచి రూ.100 వరకు పలుకుతోంది. నిరుడు ఎకరం విస్తీర్ణం వెయ్యి రూపాయలు ఉంటే ఇప్పుడది రూ.3 వేలకు పైగా పలుకుతోంది. ట్రాక్టరు ఎండు గడ్డి రూ.10 వేలు దాటడం గమనార్హం.

గడ్డి నిరుపయోగం

గత రెండు మూడేళ్లగా కూలీలతో పొలాలు కోయించడం బాగా తగ్గిపోయింది. కొంచెం వరి పెట్టిన రైతులు కూడా హార్వెస్టర్లతోనే కోయిస్తున్నారు. హార్వెస్టరుతో పొలాలు కోయడం వల్ల గడ్డి సగానికి సగం తగ్గి పోతోంది. కొంత పాడవుతోంది. మిషన్‌తో పొలం కోసిన తర్వాత గడ్డి ఒక దగ్గరకు చేయడం, వాము పెట్టేందుకు ఖర్చు అవుతోంది. దీంతో రైతులు గడ్డి అలాగే వదిలేసి.. కాల్చేస్తున్నారు. ఈ ఏడాది పొలాలు కోసే టైము వర్షాలు రావడంతో టైర్లతో ఉన్న వరి కోత మిషన్లు పొలాల్లో దిగబడుతున్నాయి. దీంతో చైన్ హార్వెస్టర్లతో పొలాలు కోయిస్తున్నారు. ఈ మిషన్‌తో కోయడం వల్ల గడ్డి పనికి రాకుండా పోతోంది. దీంతో గడ్డి కొరత ఏర్పడింది. పంట దిగుబడికి వచ్చిన డబ్బులు గడ్డి కొనేందుకు ఖర్చు పెట్టాల్సి వస్తోందని పలువురు రైతులు అంటున్నారు.

పశువులున్నాయి.. గడ్డి లేదు..

గ్రామాల్లో పశువులు పంపుతున్న ఆవులకు గడ్డి కొరత ఏర్పడింది. అంతే కాకుండా వచ్చే వేసవి కాలంలో పశువులకు పచ్చ గడ్డి లేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ కారణంగానే ముందే ఎండిగడ్డి కొనుక్కోవడానికి ఎక్కువ డిమాండుగా మారింది. ఈ మిషన్ల ద్వారా పశువులను పెంచాలనుకున్నా ఇలాంటి పరిస్థితుల్లో మూగజీవాలను ఏం చేయాలో తెలియకుండా పాడి రైతులు ఇబ్బంది లెదుర్కొంటున్నారు. ప్రభుత్వం దీనిపై దృష్టిపెట్టి పాడి రైతులకు గడ్డి కొతర లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాల్సిన అవసరం వుంది.

వెదురుకుప్పంలో దట్టంగా కమ్మేసిన పొగమంచు

పొగ మంచు తెర తొలగక.. దారి కనిపించక..!

వాహన చోదకుల ఇబ్బంది

ప్రజాశక్తి -వెదురుకుప్పం: పొగ మంచు దట్టంగా కమ్ముకుంది. ఎదురుగా ఉన్న మనుషులు, రహదారి కనిపించక స్థానికులు ఇబ్బందులు పడ్డారు. ఉదయం 8.30 గంటలు అవుతున్నా ఇదే పరిస్థితి నెలకొంది. రోడ్లపై వెళ్లే వాహన చోదకులు దారి కనిపించక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మధ్యాహ్నం ఎండ తీవ్రత ఎక్కువగా వుంది..వాతావరణంలో పెను మార్పులు తప్పవని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం: సిడిపివో

సిడిపిఓ వినతశ్రీ

ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు: మండలంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో మూడు చోట్ల ఖాళీలు ఉన్న హెల్పర్(ఆయా) పోస్టులకు అర్హులైన అభ్యర్థినులు దరఖాస్తులు చేసుకోవాలని సిడిపిఓ వినతశ్రీ కోరారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని తిరుదేవి కుప్పం (ఓసి), కోటాగరం(ఎస్సీ), కలిజ వేడు(ఓసి), హెల్పర్ పోస్టులకు ఈనెల 22వ తేది లోపు దరఖాస్తు చేసు కోవాలని తెలిపారు. ఈ పోస్టులకు దరఖాస్తులుచేసే అభ్యర్థినులు పదో తరగతి పాసై, స్థానికులుగా ఉండాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థినులైతే తహశీల్దారు వద్ద కులం సర్టిఫికెట్ పొందాలన్నారు. విద్యార్హత, కులం సర్టిఫికెట్లు జిరాక్స్, పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలపై గెజిటెడ్ అధికారి సంతకం చేసి దరఖాస్తులు అందించాలని ఆమె కోరారు.

ఇది మహిళా సంక్షేమ ప్రభుత్వం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి- పలమనేరు: ఇది మహిళా సంక్షేమ ప్రభుత్వమని, టిడిపి ప్రభుత్వ హయాంలోనే మహిళలు అన్ని విధాల అభివృద్ధి చెందుతున్నారని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం వద్దనున్న మహిళా సమాఖ్య భవనంలో మండలంలోని గ్రూపు సభ్యులకు మెగా రుణమేళా మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సమాఖ్య సభ్యులకు రూ. 7.5 కోట్ల చెక్కును ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నాడు ఎన్టీఆర్ మహిళలకు అండగా నిలుస్తూ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను తీసుకొచ్చారని, అదేవిధంగా ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం మహిళల అభివృద్ధి కోసం డ్వాక్రా, దీపం లాంటి గొప్ప పథకాలను తీసుకొచ్చారన్నారు. నాడు చంద్రబాబు ఆలోచనతో పుట్టిన డ్వాక్రా గ్రూపులకు రుణాలనిచ్చేందుకు బ్యాంకులు నేడు క్యూ కడుతున్నాయని అందుకు మహిళలు బ్యాంకులకు కల్పించిన నమ్మకమే కారణమన్నారు. పురుషులకు దీటుగా మహిళలు అన్ని రంగాలలో రాణించాలని కోరారు. ప్రభుత్వం మరియు బ్యాంకులు అందిస్తున్న సహకారాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ఆయన సూచించారు. ప్రతి ఇంటిలో ఒక మహిళా పారిశ్రామికవేత్తను చూడాలనే నేటి బాబు ధ్యేయంగా పెట్టుకున్నారని ఆ దిశగా మహిళలు రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఖాదర్ భాషా, ఏపీఎం మొగిలీశ్వరయ్య, సీసీలు హరి, విజయ కుమారి, గురుమూర్తి, మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు రెడ్డి, ప్రధాన కార్యదర్శి గణేష్, నాయకులు జగదీష్ నాయుడు,మల్లేశ్వర్ రెడ్డి, వెంకట రత్నం,రామూర్తి నాయుడు, సెల్వ రాజ్, వెంకట ముని రెడ్డి, స్వతంత్ర బాబు, హరి, గిరి, శీనులతో పాటు జనసేన నాయకులు దిలీప్ కుమార్, నాగరాజు పాల్గొన్నారు.

అభివృద్ధిని అడ్డుకోవడం పద్ధతి కాదు

మండల యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ ఢిల్లీ బాబు రెడ్డి

ప్రజాశక్తి -వెదురుకుప్పం: గ్రామ పంచాయతీలోని శ్మశాన వాటిక దాతల సహకారంతో చేస్తున్న అభివృద్ధి పనులను స్థానిక సర్పంచ్ అడ్డుకోవడం హేయమైన చర్య అని మండల యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ ఢిల్లీ బాబు రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఢిల్లీ బాబు రెడ్డి మాట్లాడుతూ కార్వేటినగరం మండలం ఆర్ కె వి బి పేట గ్రామానికి సంబంధించి గ్రామ సమీపంలో

ఉన్న శ్మశాన వాటిక వద్ద గ్రామస్తులకు అదే గ్రామానికి చెందిన నెలవాయి చెంగారెడ్డి అనే దాత సుమారు 5 లక్షల రూపాయలతో స్నానపు గదులు, నీళ్ల ట్యాంకు, నిర్మాణ పనులు చేపడుతూ ఉంటే స్థానిక సర్పంచ్ అడ్డుకుంటున్నారని ఆరోపించారు.గ్రామానికి అభివృద్ధి పనులు చేపట్టాల్సిన గ్రామ సర్పంచే దాతలు చేస్తున్న పనులను అడ్డుకోవడం హేయమైన చర్యని ఢిల్లీ బాబు రెడ్డి ఆరోపించారు.మండల అధికారులు స్పందించి గ్రామంలో దాతల సహకారంతో చేస్తున్న అభివృద్ధి పనులను సాఫీగా జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి పనులను అడ్డుకునే స్థానిక సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

ప్రజాశక్తి -వెదురుకుప్పం: మండలంలో రైతులందరూ ఆంధ్రప్రదేశ్ ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్‌లో తమ పేరు, వివరాలు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వెదురుకుప్పం మండల వ్యవసాయాధికారి వణిత పేర్కొన్నారు. మండలంలోని కళించెను గ్రామంలో మంగళవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి రైతుల వివరాలు రిజిస్ట్రేషన్ చేసి వారికి 11 నెంబర్ల విశిష్ట సంఖ్యను పూర్తి చేసి ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెదురుకుప్పం మండలంలోని రైతులందరికీ ప్రతి ఒక్కరూ వారివారి పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు , ఆధార్ కార్డు లింక్ వున్న ఫోన్ నెంబరు తీసుకొచ్చి సమీపంలోని రైతు సేవా కేంద్రాలల్లో రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకుని 11 నెంబర్ల విశిష్ట సంఖ్యను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట సచివాలయ సిబ్బంది , రైతులు పాల్గొన్నారు.

సిసి రోడ్లు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

సిసి రోడ్ల నిర్మాణం

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి : మండలంలోని తీర్థం పరిధిలో ఉన్న శ్రీ కాలభైరవేశ్వర కొండ తీర్థం ప్రాంగణంలోని మట్టి రోడ్లులో ఎంపీపీ ఎం రెడ్డప్ప సహకారంతో ఎంపీపీ నిధులతో మంగళవారం సిసి రోడ్లు నిర్మిస్తున్నట్లు ఎంపీటీసీ మొగసాల రవీంద్రమ్మ తనయుడు కేశవులు తెలిపారు. ఈ రోడ్ల వల్ల గుడికి చేరుకునే భక్తులు ప్రయాణించేందుకు తోడ్పడతాయని చుట్టుపక్కల స్థానికులు పేర్కొంటుంటారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎం వీంద్రమ్మ ఆమె తనయుడు కేశవులు. గుడి ఛైర్మన్ బాలకృష్ణ, బాలాజీ, సర్పంచ్ జ్యోతి, శ్రీనివాస్, ఏఈ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ ఆచారి, నిర్మాణ వర్కర్స్ పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు అందిస్తున్న డాక్టర్లు

ఆరోగ్యం కోసమే గర్భిణులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి -సోమల: గర్భిణులకు తల్లి ఆరోగ్యంగా ఉండి సుఖ ప్రసవం అయ్యే విధంగా వారికి వైద్య సేవలు అందించి సరైన సలహాలు సూచనలు ఇస్తున్నామని సోమల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి జయసింహ అన్నారు. మంగళవారం వైద్యశాల పరిధిలోని 43 మంది గర్భిణులకు రక్త పరీక్షలు యూరిన్ టెస్ట్ బిపి షుగర్ ఇతర వైద్య పరీక్షలను నిర్వహించి మందులు మాత్రలను అందించారు. పౌష్టికాహారాన్ని తీసుకుంటూ తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉండే విధంగా వైద్యుల సలహాలు పాటిస్తూ సుఖ ప్రసవం కోసం గర్భవతులు తమ వంతు బాధ్యతగా ఆరోగ్యం చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ అమర్నాథ్ సూపర్వైజర్లు ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ

ప్రజాశక్తి - యాదమరి: యాదమరి జడ్పీ హైస్కూల్ లో మంగళవారం ఎంపిడివో వేణు విద్యార్థిని విద్యార్థులకు కళ్ల అద్దాలు అందించారు. విద్యార్థులు ఒత్తిడి లేకుండా చదువుకునేందుకు కంటి చూపు తక్కువగా ఉన్న వారికి ఈ కళ్ళజోళ్ళు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. యాదమరి వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే మంచి విద్యను అభ్యసించగలరని ఇందులో ప్రధానంగా కంటి చూపు బాగా ఉండాలన్నది ప్రధానో ఉద్దేశం అన్నారు. ఈ విషయాన్ని గుర్తించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాఠశాలల్లోని విద్యార్థులకు కంటిచూపుకు సంబంధించి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్ళ అద్దాలను ఉచితంగా అందించే కార్యక్రమం చేపట్టిందని డాక్టర్ అనిల్ కుమార్ నాయక్ వివరించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించామన్నారు. ఇందులో అవసరమైన విద్యార్థులకు ప్రభుత్వం చే జారీ చేయబడిన కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రుక్మిణి, ప్రసాద్ హెచ్‌ఎమ్ గిరి రాజారావు, సిహెచ్‌ఓ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

కంచె ఏర్పాటు చేస్తున్న పంచాయతీ సిబ్బంది

కంచె ఏర్పాటు

ప్రజాశక్తి-సోమల: సోమల మండలం ఇరికిపెంట గ్రామ సమీపంలోని చెత్త నుండి సంపద కేంద్రాన్ని ఇటీవల ఎంపీడీవో నారాయణ ఈవోఆర్డి లక్ష్మీదేవి తనిఖీ నిర్వహించి ఎస్‌డబ్ల్యుపిసి షెడ్డు చుట్టూ కంచె నిర్మాణాన్ని చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి మేనకను ఆదేశించారు. దీంతో మంగళవారం రాతి కూసాలు నాటి ఇనుప కంచెను ఏర్పాటు చేసి షెడ్డు చుట్టూ ప్రహరీని ఏర్పాటు చేశారు. పశువులు, ఇతర జంతువులు షెడ్డు లోపలికి వెళ్లకుండా కంచె నిర్మాణాన్ని చేపట్టినట్టు పంచాయతీ కార్యదర్శి తెలిపారు.

మినీ అంగన్‌వాడీ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి -విజయపురం నగరి: నగరి ఐసీడీఎస్ పరిధిలోని నింద్ర మండలంలో ఖాళీగా ఉన్న మినీ అంగన్‌వాడీ కార్యకర్త పోస్టుకు అర్హులైన అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోవాలని సీడీపీవో కె.కృష్ణవేణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నింద్ర మండలంలో కీళంబాకం దళితవాడ (ఓసీ) మినీ అంగన్ వాడీ పోస్టు ఖాళీగా ఉందన్నారు. ఈ పోస్టుకు ధరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 10వ తరగతి పాసై స్థానిక వివాహిత మహిళ (ఆ ఊరి కోడలు) అయివుండాలన్నారు. వయస్సు జూలై 1వ తేదీకి 21-35 వయస్సు లోపల ఉండాలన్నారు. అభ్యర్థులు దరఖాస్తుతో పాటు 10వ తరగతి మార్కుల జాబితా, ఆధార్, రేషన్ కార్డు, కుల, నివాస ధృవీకరణ పత్రాలను గెజిటెడ్ అధికారిచే అటెస్టేషన్ చేసి జతపరచాలన్నారు. ఈ నెల 22వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో ధరఖాస్తులు సమర్పించాలన్నారు.

కూటమి ప్రభుత్వంలోనే ఆర్థికాభివృద్ధి

ఏపీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం

ప్రజాశక్తి - రామకుప్పం: ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల పథకాలను అమలు చేసి ప్రజల ఆర్థిక అభివృద్ధిని మెరుగుపరిచేందుకు సీఎం

చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని ఏపీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, సిఎం వ్యక్తిగత కార్యదర్శి దుర్గా ప్రసాద్,రాష్ట్ర నేతలు డాక్టర్ సురేష్ బాబు, మునస్వామి, మండల అధ్యక్షుడు ఆనంద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సుబ్రహ్మణ్యస్వామి ఆలయం వద్ద సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రానున్న ఉగాది పండుగ తర్వాత ఇళ్ల నిర్మాణాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అమ్మకు వందనం, రైతులకు చేయూత, తదితర వాటిని అమలు చేస్తున్నారన్నారు. ఎన్నడూ లేని విధంగా గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై జన నాయకుడు లో అర్జీలను సమర్పించి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. ఇప్పటికే తారు రోడ్ల మరమ్మతులు, సిసి రోడ్లు, తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు, నూతన భవనాలు, తదితర వాటికి అవసరమైన నిధులు మంజూరయిందన్నారు. కాగా గత వైసిపి ప్రభుత్వంలో ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి టీడిపి గెలుపునకు కృషిచేసి, తప్పుడు కేసులలో ఇరుక్కొన్న కార్య కర్తలు ప్రస్తుతం పట్టించుకోవటం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నరసింహులు, ఆంజనేయ రెడ్డి ,సీతాపతి, శ్రీనివాసులు రెడ్డి, రామ్మూర్తి, చిన్ని కృష్ణ, చలపతి, కన్నన్, గంట్లప్ప గౌడు, నందా రెడ్డి, కృష్ణ నాయక్, జయశంకర్, సుబ్రీ,విజయ్ రెడ్డి, విశ్వనాథ్, వెంకటాచలం, బాలు, వెంకటరమణ ,అవినాష్, మంజునాథ్ ,ఆదిల్, సురేష్ పాల్గొన్నారు.

గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్ష మాతృ అభియాన్‌ను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన గర్భిణులకు మహతి ఫౌండేషన్ సహకారంతో పౌష్టికాహారం అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ విజయచంద్ర, వారి సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన గర్భిణులకు వివిధ చికిత్సలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని మహతి ఫౌండేషన్ ఛైర్మన్ నాగరాజు సహకారంతో గర్భిణులకు, వైద్య సిబ్బందికి పౌష్టికాహారం ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయచంద్ర మాట్లాడుతూ ఆరోగ్య విద్య బోధిస్తూ గర్భిణులకు ప్రతి నెలా రక్త పరీక్షలు పరీక్షలు చేసుకొని పోషకాహారం తింటూ వ్యక్తిగత శుభ్రత పాటిం చాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో కాన్పులు సురక్షితంగా నిర్వహిస్తారని ప్రస్తుతం బైరెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎన్నడూ లేని విధంగా గర్భిణులకు స్కానింగ్ సెంటర్ అందు

గర్భిణులకు పౌష్టిక ఆహారం అందిస్తున్న దృశ్యం

బాటులో ఉండడం చాలా మంచిదని, మండలంలోని ప్రతి గర్భిణి, తల్లి బిడ్డ క్షేమం కోసంప్రతి ఒక్కరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ విజయ చంద్ర, సావిత్రి హెల్త్ ఎడ్యుకేటర్, మహతి ఫౌండేషన్ సహాయక మేనేజర్ శ్రీనివాసులు, వారి సిబ్బంది, మండల వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు గుర్తింపు కార్డు తప్పనిసరి

ప్రజాశక్తి-పెద్దపంజాణి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అందిస్తున్న సబ్సిడీ పథకాలను పొందాలంటే వారికి డిజిటల్ గుర్తింపు కార్డు తప్పనిసరి అని మండల వ్యవసాయ అధికారిణి రఖీబా అన్నారు. మంగళవారం బెరపల్లి గ్రామంలో రైతులకు డిజిటల్ గుర్తింపు కార్డులను,వ్యవసాయ అధికారిని రఖీబా,పెద్దపంజాణి రైతు సేవ కేంద్రం వ్యవసాయ సహాయకులు శ్రీవన్య నమోదు చేశారు. అనంతరం మండల వ్యవసాయ అధికారిణి రఖీబా మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రాష్ట్రం లోని ప్రతి రైతుకు ఒక నిర్దిష్టమైన సంఖ్య ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిపారు. మండలంలోని ప్రతి రైతు మీ గ్రామ సచివాలయ పరిధిలో రైతు సేవ కేంద్రంలో రైతులు వారి ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ బుక్,ఆధార్ కి లింక్ అయిన ఫోన్ నెంబర్ తీసుకొని వారి పరిధిలోని రైతు సేవా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ గుర్తింపు సంఖ్య లేకపోతే ప్రభుత్వాలు అందించే పథకాలు పంటల బీమా, పీఎం కిసాన్ యోజన, పంటనష్ట పరిహారం, అన్నదాత సుఖీభవ, వ్యవసాయ యంత్ర పరికరాలపై రాయితీలు వర్తించమన్నారు. భూమి కలిగిన ప్రతి రైతు కూడా తమ పరిధిలోని రైతు సేవ కేంద్రానికి వెళ్లి నమోదు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం అందించే పథకాలు కూడా ఈ ఐడి నెంబర్ కి అనుసంధానం చేస్తారని రైతులందరూ ఈ ఫిబ్రవరి నెలాఖరు లోపు ప్రతి రైతు ఐడి లు క్రియేట్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు మంజునాథ్ పాల్గొన్నారు.

వివరాలు నమోదు చేసుకుంటున్న రైతులు

తప్పుడు ప్రచారాలు బాధాకరం

- టిడిపి నాయకులు గోపీనాథ్, డాక్టర్ సుధీర్

ప్రజాశక్తి-కుప్పం టౌన్ : ఎన్నికలలో గెలవడం ఓడడం సర్వ సహజమని, అయితే ఓడినవారు గెలిచిన వారి వద్ద డబ్బు తీసుకున్నారని ప్రచారం చేయడం బాధాకరమంటూ టిడిపి సీనియర్ నాయకులు గోపీనాథ్, డాక్టర్ సుధీర్ లు అన్నారు. కుప్పం పట్టణం లోని టిడిపి కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడుతూ మొదట గోపీనాథ్ మాట్లాడుతూ వైసిపి హయాంలో కుప్పం పురపాలక సంఘం ఎన్నికలు నిర్వహించిన సందర్భంగా 16వ వార్డు పరిధిలో డాక్టర్ సుధీర్ వైసిపి ఛైర్మన్ అభ్యర్థిగా పోటీ చేశారని ఆ పరిస్థితులలో పార్టీ అధినేత ఆదేశానుసారం టిడిపి తరపున తన కుమారుడు హర్ష ధర్మతేజను పోటీకి నిలబెట్టామని తెలిపారు. ఈ ఎన్నికలలో డాక్టర్ సుధీర్ గెలుపొంది, వైసిపి తరుపున మున్సిపల్ ఛైర్మన్‌గా కొనసాగిన సంగతి అందరికీ తెలిసిందే అన్నారు. టిడిపి తరపున తన కుమారుడిని పోటీ చేయించిన తను వైసిపి అభ్యర్థి వద్ద పెద్ద మొత్తంలో డబ్బు తీసుకుని ఓటమి పాలైనట్టు ప్రచారం చేయడం బాధాకరమన్నారు. 40 సంవ త్స రాలుగా టిడిపిలో తిరుగులేని నాయ కుడిగా కొనసాగుతున్న తన రాజకీయ ఎదుగుదలను అడ్డుకోవ డానికి కొంత మంది నాయకులు పని కట్టుకొని తనపై తప్పుడు ప్రచారం చేశారని తెలిపారు. డాక్టర్ సుధీర్ మాట్లాడుతూ తాను కుప్పం వచ్చిన నాటి నుండి గోపీనాథ్ తో సత్సంబంధాలు ఉన్నాయని, తమ ఇద్దరి మధ్య మంచి స్నేహ సంబంధం ఉందన్నారు. అయితే గత మున్సిపల్ ఎన్నికల్లో తాను ఎవ్వరికి డబ్బు ఇచ్చి గెలవలేదని, అప్పటి అధికార పార్టీ అభ్యర్థిని గెలిపించుకుంటే పట్టణం అభివృద్ధి చెందు తుందన్న ఆలోచనతో, వైద్యుడిగా ప్రజలతో తనకు ఉన్న సత్సంబంధాలతో ప్రజలు తనకు ఓటు వేసి గెలిపించా రన్నారు. అంతేకానీ డబ్బు ఎరచూపి తాను గెలవలేదని, అలాంటి అవసరం తనకు లేదన్నారు.

మాట్లాడుతున్న గోపీనాథ్, డాక్టర్ సుధీర్

రాష్ట్ర అభివృద్ధి కోసం శ్రమిస్తున్నా : ఎంపి

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన ప్రోత్సాహంతో ఏపీ అభివృద్ధి, చిత్తూరు పార్లమెంటు ప్రగతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నానని చిత్తూరు ఎంపి దగ్గుమళ్ల ప్రసాదరావు పేర్కొన్నారు. మంగళవారం ఢిల్లీలో తన కర్తవ్య నిర్వహణకు సంబంధించిన వివరాలను ఆయన మీడియాకు వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు తమపై గురుతర బాధ్యతను పెట్టారని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, జవాబుదారీగా పనిచేస్తున్నానన్నారు. ఢిల్లీ పార్లమెంటు సమావేశాలకు హాజరైన తాను, ఓవైపు తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూనే, మరో వైపు రాష్ట్ర హక్కులు, ప్రయోజనాలను సాధించడం పై దృష్టి సారించారన్నారు. విభజన చట్టం హామీలను అమలు చేయాలని కోరుతూ..కేంద్ర ప్రభుత్వానికి విన్నపాలు చేస్తున్నారన్నారు. ఇదే అంశాలకు సంబంధించి తన వాణిని పార్లమెంటులో కూడా వినిపించే ప్రయత్నం చేస్తున్నానని తెలిపారు. మంగళవారం ఢిల్లీలో తన కర్తవ్య నిర్వహణకు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమ పై గురుతర బాధ్యతను పెట్టారని తెలిపారు. అందుకు అనుగుణంగా కూటమి ఎంపీలమైన తామంతా ఐక్యంగా పనిచేస్తు న్నామ న్నారు. చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గ అభివద్ధి కూడా తనకు ముఖ్యమని, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నా రు. పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నేతలు, కార్యకర్తలు, అధికారుల సమన్వయంతో పార్లమెంటు ప్రగతికి పాటు పడుతున్నట్లు ఆయన తెలిపారు. వారు అందిస్తున్న తోడ్పాటు తనకు నూతనోత్సాహాన్ని ఇస్తుందన్నారు. ఏపి అభ్యున్నతికి ఎన్డీఏ సర్కార్ కట్టుబడి ఉందని, పార్లమెంటు సమావేశాల సందర్భంగా 2025-26 ఆర్థిక బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ పునరుజ్జీవనానికి చేసిన కేటాయింపులే దీనికి నిదర్శనం అన్నారు.



పూరి గుడిసె దగ్ధం

ప్రజాశక్తి-సోమల: ప్రమాద వశాత్తు పూరి గుడిసె దగ్ధమైన సంఘటన మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు..సోమల మండలం ఇరికిపెంట పంచాయతీ వడ్డి పల్లె గ్రామానికి చెందిన లక్ష్మమ్మ పూరి గుడిసె మంగళవారం సాయంత్రం ఐదు గంటల సమయంలో అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా దగ్ధమైందని తెలిపారు. పూరిగుడిసె వద్ద మంటలు చెలరేగడంతో హుటాహుటిన సమీప ప్రాంత ప్రజలు అగ్నికి ఆహుతి అవుతుండడంతో పూరి గుడిసెను నీళ్లు చల్లి మంటలను ఆర్పారు. ప్రమాదంలో ఇంట్లోని నగదు వంట సామగ్రి నిత్యావసర సరుకులు, దుస్తులు పూర్తిగా దగ్ధమయ్యాయని సమాచారం. ప్రమాదానికి కారణాలు తెలియాల్సి వుంది.

బోరు మరమ్మతులు పరిశీలిస్తున్న పంచాయతీ కార్యదర్శి లలితకుమారి

తాగునీటి సమస్య పరిష్కారం

ప్రజాశక్తి -సోమల: సోమల మండలం అన్నెమ్మ గారి పల్లి పంచాయతీ చింపి రెడ్డి పల్లెలో నాలుగు రోజుల క్రితం గ్రామానికి తాగునీటిని సరఫరా చేసే బోరు మోటారు కాలిపోయింది. స్పందించిన పంచాయతీ కార్యదర్శి లలిత కుమారి మంగళవారం మధ్యాహ్నం బోరు మోటారు బాగు చేయించి పైప్ లైన్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయించారు. గ్రామంలో 50 కుటుంబాలు నివసిస్తున్నాయని బోరు మోటారు కాలిపోవడంతో ప్రజలు ఇబ్బంది పడకూడదని వెంటనే మరమ్మతులు చేయించి తాగునీటిని సరఫరా చేశామని ఆమె తెలిపారు.

'డబ్బు చెల్లించండి... రసీదు అడగొద్దు..'!

ప్రజాశక్తి-కుప్పం రూరల్ : 'ఖాతాదారులు డబ్బు చెల్లించిన వాటికి రసీదు అడగొద్దు..' రీతిలో పోస్ట్ ఆఫీస్ అధికారులు వ్యవహరిస్తున్నట్టు ఖాతాదారుల నుండి పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. మొదటి నుండి పోస్ట్ ఆఫీసులు ప్రజలకు బ్యాంకుల తరహాలో చిన్న మొత్తాల పొదుపు ఖాతాలు, నెలవారి పొదుపు ఖాతాలు, ఫిక్స్ డిపాజిట్ వంటి సేవలను అందిస్తోంది. ఈ ఖాతాలలో సొమ్ము జమ చేసిన ఖాతాదారులకు సంబంధిత అధికారులు ఖాతాదారుల పాసు పుస్తకాలలో నమోదు చేయడంతో పాటు డబ్బు జమ చేసినట్టు రసీదు జారీ చేయవలసి ఉంది. అయితే కుప్పం పోస్ట్ ఆఫీస్ లో మాత్రం సిబ్బంది ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నట్టు ఖాతాదారుల ద్వారా తెలిసింది. ఖాతాదారులు నగదు జమ చేయడానికి రసీదు అడిగితే కౌంటర్ ఫైల్ లేని రసీదులను అధికారులు ఇస్తున్నట్టు ఖాతాదారులు ఆరోపిస్తున్నారు. ప్రశ్నించిన వారికి మాత్రమే కౌంటర్ ఫైల్ ఇస్తున్నారని, లేనివారికి కౌంటర్ ఫైల్ ఇవ్వడం లేదని తెలిపారు. అనుకోని పరిస్థితుల కారణంగా తమ ఖాతాలలో డబ్బు గల్లంతు అయితే పరిస్థితి ఏంటన్న ఆందోళనను ఖాతాదారులు వ్యక్తం చేస్తున్నారు. పోస్ట్ ఆఫీస్ లలో ఎక్కువ మంది మహిళలు, గృహిణులు, రైతులు, నిరక్షరాస్యులు ఖాతాలు కలిగి ఉన్నారని, ప్రశ్నించిన వారికి మాత్రమే కౌంటర్ ఫైల్ జారీ చేసి, ప్రశ్నించని వారికి కౌంటర్ ఫైల్ ఇవ్వకపోవడం అధికారుల నిర్లక్ష్య ధోరణికి నిదర్శనమని పలువురు సామాజిక కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. ఖాతాదారుల సొమ్ము గల్లంతు అయితే రసీదు జారీ చెయ్యని అధికారులు బాధ్యత వహిస్తారా...?' అంటూ ఖాతాదారులు ప్రశ్నిస్తున్నారు.

వైభవంగా కాశీ విశ్వేశ్వర స్వామి కళ్యాణోత్సవం

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు శివాలయంలో శ్రీ కాశీ విశాలాక్షి, కాశీ విశ్వనాథ స్వామి కళ్యాణోత్సవం మంగళవారం సాయంత్రం వైభవంగా శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఈ నెలలో పౌర్ణమి గడియలు సందర్భంగా బ్రహ్మోత్సవాలలో భాగంగా కళ్యాణోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. అయితే ఈ సంవత్సరం రాజగోపురం నిర్మాణ కార్యక్రమం జరుగుతున్నందు వల్ల బ్రహ్మోత్సవాలు తూతూ మంత్రంగా కళ్యాణోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉభయదారులుగా ఆర్బిసి కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE, CHITTOOR
D.O.P No.228 of 2024

Between:-
J.Kavitha, W/o A.Ramesh, aged about 38 years, Christian, now residing at D.No.15-2726, Ambedkar Nagar,Greamspet Post, Chittoor Town & District. **...Petitioner**
And
A.Ramesh S/o late Narasaiah, residing at Vinjam Lakshmireddipalli Village,S.S.Konda Post, G.D.Nellore Mandal, Chittoor District **...Respondent**

NOTICE TO RESPONDENT

Sir
Please take notice that the above named Petitioner filed above **D.O.P No.228 of 2024** seeking Divorce against you and same is posted for your apperance on **10.03.2025** for your appearance. If you have got any objection you may appear on **10.03.2025 at 10.30 A.M.** either in person or through an Advocate and file your objections. If you fail to do so the matter will be decided ex-parte.

E.RENUKA
Advocate for Petitioner, Chittoor

IN THE COURT OF ADDITIOAL SUBORDINATE JUDGE AT :: PONNERI
O.S.No. 6 of 2024

1. R.Banu Prakash and others **...Plaintiffs**

-Vs-

1. Smt.A.Kamalammal, and 5 others **...Defendants**

To:
A.Ravi
Son of Shri. Akkama Naidu Resing at Pallamala Village, B.N.Kandriga Mandal, Chittoor District, Andhra Pradesh - 517 645.

Sir,
Kindly take notice that my Clients, R.Banu Prakash and R. Akash we have filed O.S.No.6 of 2024 for a Declaration to declare that the Settlement Deed dated13.07.2017 vide Doc. No.3033 of 2017 and Sale Deed dated 21.09.2022 vide Doc. No.9053 of 2023 on the file of SRO, Ponneri are null and void. The said Suit came up for hearing before the Additional Subordinate Judge, Ponneri on 21.01.2025 and the said matter has been posted for your appearance on 03.03.2025 at 10.30 a.m.

Please take notice that if you fail to appear in the above matter on the said date on 03.03.2025 at 10.30 a.m. before the Additional Subordinate Judge, Ponneri the matter will be decided on merits in your absence.

A.JAYARAMAN,
Counsel for Plaintiffs